# జాలి

నేనొక వర్ధమాన రచయితను. ఇంత వరకు నేను చాల హాస్య కథలు, క్రైమ్ కథలు రాశాను. వాటిలో చాలా అచ్చయ్యాయి. అందరూ మెచ్చుకున్నారు. కానీ ఈ రకం కథలు పాఠకులను కాసేపు నవ్వించగలవేమో కానీ వారిని ఆలోచింప జేయలేవు. పాఠకులు నా కథలు చదివిన తరువాత నా కథలోని పాత్రల చిత్రీకరణ పట్ల స్పందించాలి. అలా స్పందించాలంటే నా కథలలో పాత్రలు సజీవంగా ఉండాలి. ఆ పాత్రలను తాము కూడా చూసినట్లు ఫీలవ్వాలి.



నాకు చిన్నప్పటి నుంచి జాలి. దయాగుణం కొంచెం అధికం. ఇతరుల జాలి, కరుణకు పాత్రులయ్యే వారు లోకంలో ఎందరో ఉన్నారు. రోజంతా పని చేసినా సరైన వేతనం లభించక ఒక పూట పస్తులుండే వాళ్ళు, రెక్కలు ముక్కలు చేనుకున్నా రెండు పూట్లా గంజికి నోచుకోని వారు ఎందరో ఉన్నారు.

తిన్న తిండి అరగని వారు ఎంతో మంది ఉండగా, తిండిలేక మాడిపోయేవాళ్లు ఈ లోకంలో ఎందుకుండాలి?

రోడ్ల పక్కన రాళ్ళు కొట్టుకుంటూ బ్రతికే కూలీలు, దున్నపోతుల్లాంటి వాళ్లను కూర్చోబెట్టుకుని కాళ్లు విరిగేట్లు రిక్షాలు తొక్కేవాళ్లు, మనం హీనాతి హీనంగా భావించే చెప్పులను చేతులతో ముట్టుకుని కుట్టే వాళ్లు, అంగవైకల్యంతో రోడ్ల మీదా, గుళ్ల వద్దా అడుక్కుతినే నిర్భాగ్యులు...... వీరంతా ఎందుకిలా ఉండాలి?

వారి స్థితి చూస్తే నాకు కన్నీళ్లు వస్తాయి. 'పది

పైసలు వెయ్యండి బాబూ' అని చేయిజాపే అంధుడిని చూస్తే నాకు ఏడుపు వస్తుంది. అదే సమయంలో నోరూ వాయీలేని దేవుడికిస్తున్నామంటూ హుండీలలో వేలకు వేలు కుమ్మరించే దొరబాబులు, గుడిమెట్ల మీద కూర్చుని అడుక్కుతినే వారికి చేయి విదల్చని మానవ నైజం చూస్తే నాకు అసహ్యం వేస్తుంది.

వీళ్లకు నేనేం చేయగలను? ఆర్థిక సహాయం ఎంత మందికి చెయ్యగలను? కానీ ఒక రచయితగా నేనో పని చెయ్యగలను. మరుగున పడ్డ వారి జీవితాలను యథాతథంగా చిత్రించి కథలు రాసి పాఠకుల దృష్టికి తీసుకు పోగలను.

మొదటగా రిక్షా కార్మికులను నా కథకు పాత్రలుగా ఎంచుకున్నాను. సాటి మనిషిని దర్జాగా కూర్చోబెట్టుకుని ఎత్తనక, పల్లమనక, ఎండనక, వాననక, చెమటలు కక్కుతూ మోసుకుపోవడం వారి పని. నిజానికి ఒక మనిషి సాటి మనిషి మీద ఎక్కి స్వారీ చెయ్యడం వంటిదే. ఇది రిక్షాలు ఎక్కేవాళ్లు రాజరిక తత్వానికి ప్రతినిధులుగా నాకు కనిపిస్తారు. తమ బరువును లాగలేక రిక్షా వాళ్లు నానా అవస్థ పడుతుంటే 'అయ్యో పాపం' అని కూడా అనకుండా తొందరగా లాగమని కసురుతుంటారు. రిక్షా వాడి దగ్గర పావలా కోసం పాతిక సార్లు బేరమాడుతుంటారు. అందుకే నా జీవితంలో నేను ఏ నాడూ రిక్షా ఎక్కలేదు.

ఒక రోజు సాయంత్రం మొదట ఆట సినిమా చూసి ఇంటికి వెళ్దామని బస్టాండుకు వచ్చాము. నేను, నా భార్య, ఇద్దరు చిన్న పిల్లలు. అక్కడి నుండి మా ఇంటికి రెండు కిలోమీటర్లు. ఎంతసేపు చూసినా బస్సు ఒక్కటీ రాలేదు.

'ఆటోలో వెళ్దామండీ'' అన్నది నా భార్య.
''ఆకలవుతుంది డాడీ'' అంటున్నారు పిల్లలు.
అక్కడ చాలా ఆటోలు, రిక్షాలు ఆగి ఉన్నాయి. కొంతమంది వాటిల్లో ఎక్కి వెళ్లిపోతున్నారు.

ఆటో వద్దకు వెళ్లాము.
''సౌభాగ్యపురం వస్తావా?'' ఒకడిని అడిగాను.
''ఎక్కడుంది సార్''
''ఆర్కేపురం పక్కన''
''అదెక్కడుంది సార్''

నాతో మాట్లాడుతూనే పక్క ఆటోవాలాతో కూడా ఏదో మాట్లాడుతున్నాడు ఆటోవాలా. పిల్లలు ఆకలంటూ ఏడుస్తున్నారు. ప్రాంతమంతా దాదాపు నిర్మానుష్యమౌతున్నది.

''ఓహో! అదా సార్! ఎక్కండి'' అన్నాడు. అందరం ఎక్కాం.

''నలభై రూపాయలివ్వండి'' ఎక్కిన తరువాత అన్నాడు ఆటోవాలా.
నేను ఉలిక్కిపడ్డాను.
''రెండు కిలోమీటర్లకు నలభై రూపాయలా? బస్సులో వెళ్తే రెండు రూపాయలవుతుంది'' అన్నాను.

''అలా అయితే బస్సులో వెళ్ళండి'' అన్నాడు ఆటోవాలా.




''ఏమయ్యోయ్... ఎక్కడి నుంచి తెచ్చావా కుక్కను? రోజంతా మొరుగుతుంది? ఇలా అయితే పడుకోవడం కష్టం కాదా?'' విశ్వనాథంతో అన్నాడు పక్కింటాయన.
''ఫరవాలేదులెండి. రాత్రంతా పడుకుంటుంది?'' బదులిచ్చాడు విశ్వనాథం.

-ప్రశాంతి
సామర్లకోట

''మీటర్ మీద రావా?'' అన్నాను కోపంగా.
''ఈ టైంలో మీటర్ మీద ఎవరొస్తారు సార్? సినిమా వదిలిన తరువాత నలభై రూపాయలు ఎవరైనా ఇస్తారు''.

''మీటర్ మీద రాకపోవటం నేరం. నేను ట్రాఫిక్ డిపార్ట్‌మెంటుకు కంప్లయింటిస్తాను'' ఉక్రోషంగా అన్నాను.

''వాళ్ళకు కాకపోతే చీఫ్ మినిస్టర్ కిచ్చుకోండి'' నిర్మొగమాటంగా అన్నాడు ఆటోవాలా.
''మరొక ఆటోలో వెళ్దాం. ఇదొకటేనా?'' అన్నది మా ఆవిడ.

ఆటో దిగాము. మిగిలిన వారిని అడిగాము. అందరిదీ ఒకటే మాట. నలభై రూపాయలు!

ఆకలి దహించుకుపోతున్నది. పిల్లలు ఏడుస్తున్నారు. నా భార్య కూడా ఆకలితో నీరసంగా అడుగులు వేస్తున్నది.



''శోభ మన అలారం పీస్ రిపేర్ చేసివ్వడానికి నెల రోజులు పడుతుందట'' చెప్పారు మధు.
''అంతవరకూ ఎలాగండీ?'' ఆందోళనగా అడిగింది శోభ.
''అందాకా ఈ కోడి పుంజును మన దగ్గర ఉంచుకోమని ఇచ్చారు'' అంటూ సంచీలోంచి కోడి పుంజును తీసి ఇంట్లో వదిలేశాడు మధు.

-సంగీత
తిరుపతి

రిక్షావాళ్ళు పదిమంది గుమికూడారు.
''సౌభాగ్యపురం వస్తావా?'' ఒకడిని అడిగాను.
''ఎంతమంది సార్?''
''మేమిద్దరం. ఇద్దరు పిల్లలు''.
''అంటే నలుగురన్నమాట''.
''పిల్లలు కూడా లెక్కేనా?''

''వాళ్ళూ కాస్తోకూస్తో బరువుంటారు గదా సార్? ఏభై రూపాయలివ్వండి''.
పక్కనే బాంబు పేలినట్లు అదిరి పడ్డాను.
''ఈ కాస్త దూరానికి ఏభై రూపాయలా?'' అన్నాను దిగ్భ్రమతో.
''చచ్చేట్లు తొక్కాలి సార్. వచ్చేటపుడు ఖాళీగా రావాలి''.
''అయితే మాత్రం రెండు కిలోమీటర్ల దూరానికి ఏభై రూపాయలిస్తారా ఎవరైనా?'' అసహనంగా అన్నాను.

పిల్లలు పెద్దగా ఏడుస్తున్నారు. నా భార్య వాళ్ళను సముదాయిస్తున్నది.
''పిల్లలు ఆకలితో ఏడుస్తున్నారు. మరీ అంత దారుణంగా అడుగుతారేమయ్యా? పదిహేనిస్తాను'' కోపాన్ని అణుచుకుంటూ అన్నాను.
''కుదరదు సార్'' అన్నాడు.
మరో రిక్షావాడిని అడిగాను.
''ఎక్కడికెళ్ళాలి సార్?'' అడిగాడతను.
''చెప్పాను కదయ్యా? సౌభాగ్యపురం''.
''ఎంతమంది సార్?''

''ఇందాకటి నుంచీ చూస్తున్నావు గదయ్యా? నలుగురం'' అన్నాను కోపంగా.
''మనిషికి పదిహేనివ్వండి'' చాలా ప్రశాంతంగా అన్నాడతను.
''అంటే ... అరవై రూపాయలివ్వాలా?'', ఆగ్రహం ముంచు కొచ్చింది నాకు.
''అవునుసార్'' అన్నాడతను.

''వీళ్ళ కంటే ఆటో వాళ్ళే నయం. దాంట్లో త్వరగా వెళ్తాం'' అన్నది నా భార్య.
రిక్షావాళ్ళను తిట్టుకుంటూ మళ్ళీ ఆటోవాళ్ళ వద్దకు వెళ్ళాం. ''ఎక్కడికి సార్?'' అడిగాడు ఆటోవాడు.
''ఇందాక చెప్పాను గదయ్యా? సౌభాగ్యపురం''.
''ఎంతమంది సార్?''
''మళ్ళీ అదే పాట పాడతావేం? నలుగురు''. కోపాన్ని దిగమింగుకుంటూ చెప్పాను.

''అరవై రూపాయ లివ్వండి''
''ఇందాక నలభై అన్నావుగా?''
''ఆ రేటు ఆ టైములో. ఇప్పుడు పదకండయింది. పాపం పిల్లలు ఆకలితో ఉన్నారని అరవై అన్నాను. లేకపోతే ఎనభై తక్కువ రాము.'' అన్నాడతను.
నా హృదయం రగిలిపోయింది. చేసేదేమీ లేక అరవై రూపాయలిచ్చి ఇంటికి చేరాము.

''వీళ్ళ మీదా మీరు జాలిపడి కథలు రాస్తానంటున్నది?'' ఎకసక్కెంగా అన్నది నా భార్య.
నా హృదయ కుసుమాన్ని ఎవరో కర్కశంగా నలిపినట్లయింది.
అవును! పిల్లలు ఆకలితో అలమటిస్తున్నా మరో సంసార స్త్రీ వెంట ఉన్నాఏ మాత్రం జాలి లేకుండా, నా అవసరాన్ని బ్లాక్‌మెయిల్ చేసిన ఆ జాతంటే నాకు

అనవ్యాం వేసింది. వీళ్ల మీదనా నేను జాలిపడుతున్నది? ఛి ... ఛీ... వీళ్ల మీద జాలి ఏ మాత్రం అవసరం లేదు.

★ ★ ★

ఒ కరోజు నేను బజార్లో నడుస్తున్నాను. ఎండాకాలం: ఎండవేడిమికి మాడు వగిలిపోతున్నది. ఉన్నట్లుండి చెవ్పుతెగింది.

తెగిన చెవ్పును చేత్తో వుచ్చుకుని చెవ్పులు కుట్టే వాళ్లకోసం చూస్తూ నడుస్తున్నాను.' కాళ్ళు కాలిపోతున్నాయి. కొంచెం దూరం నడిచిన తరువాత ఒకడు కనిపించాడు. చెమటలు కక్కుతున్న శరీర తాపాన్ని ఏ మాత్రం లెక్క చెయ్యకుండా వండువెన్నెలలో కూర్చున్నట్లు కూర్చున్నాడా వృద్ధుడు. నా కథా నాయకులలో ఇతనూ ఒకడు.

"చెవ్పుకు మేకులు కుడతావా తాత ?" అడిగాను. చెవ్పును అటూ ఇటూ వదిసార్లు తిప్పి చూసి "నాలుగు రూపాయలివ్వండి" అన్నాడు తాత.

"రెండు మేకులు కొట్టడానికి నాలుగు రూపాయలా ?" ఆశ్చర్యంగా అన్నాను.

"అవును." అన్నాడు తన వని తాను చేసుకుంటూ. కాళ్ళు కాలిపోతుంటే పాదాలు స్థిరంగ నిలవలేకపోతున్నాను. కానీ రెండు మేకులు కొట్టడానికి నాలుగు రూపాయలడగటంలో నాకే మాత్రం ఔచిత్యం కనిపించలేదు.

"రెండు రూపాయలు తీసుకో." 'అన్నాను.

"మా దగ్గర బేరాలేంటి బాబూ. మరో చోట కుట్టించుకోండి" అన్నాడు.

మరోదారి లేక నాలుగు రూపాయలిచ్చి చెవ్పుబాగుచేయించుకున్నాను.

కాళ్ళు కాలిపోతూ నేను బాధవడుతుంటే కనీస మానవత్వం కూడాలేకుండా ఎంత నిర్దాక్షిణ్యంగా మాట్లాడాడు తాత! ఛి... ఛీ... వీరిజీవితాల వట్లనా నేను జాలివడుతున్నది? వీరి మీదనా నేను కథలు రాయాలనుకుంటున్నది? నా హృదయ కవాటం మరొకటి బద్ధలైంది.

ఆలోచిస్తూ నడుస్తున్నాను. అనవసరంగా నా మనను పాడుచేసుకుంటున్నానేమో ననిపిస్తున్నది. ఎవరి బ్రతుకు వారు బ్రతుకుతున్నారు. అనలు ఒకరి వట్లనేనెందుకు జాలి వడాలి? ఎవ్వరికీ లేని కరుణ, మానవత్వం లాంటి పాడుబుద్ధులు నా కెందుకు? ప్రతివాడి కీ అవతలివాడిని దోచుకోవాలనే ధ్యానతవ్వ అవతలివాడి వరిస్థితిని చూసి స్పందించేదెంతమంది?

చూడగా చూడగా నేను ఈ లోకంలో జాలివడ్డదగ్గ వ్యక్తి ఒక్కడు కనిపించాడు.

అతడెవరో కాదు.

నేనే! ●



"ఏమిటి వదినా రాత్రంతా అన్నయ్య గారితో పోట్లాడారు?" ప్రశ్నించింది విశాలి.

"ఆఁ ఏమీలేదు మా అబ్బాయిని డాక్టర్ చేయాలా - ఇంజనీరింగ్ చదివించాలా అనే విషయమై ..." చెప్పింది వద్మ.

"మీ అబ్బాయా...?" ఆశ్చర్యపోయింది విశాలి.

'అవును... వుడితే ఏం చదివించాలా అని..." బదులిచ్చింది వద్మ.

-నాగరాజు
కర్నూల్

# దివ్యౌషధంగా మంచినీరు

రోగాలు రావటం, ఎడాపెడా మందులు వాడేయటం వలు రకాల ఒత్తిళ్ళతో సహజీవనం చేస్తున్న ఈ ఇరవయ్యవ శతాబ్దపు మానవుడి జీవితంలో ఒక ప్రధాన భాగమయి పోయాయి.

జలుబు చేసినా, దగ్గొచ్చినా విచక్షణా రహితంగా మందులు రాయటం డాక్టర్లకు, వాడటం రోగులకు మామూలైపోయింది.

చిన్నరోగాలకు సైతం డాక్టర్లు, స్పెషలిస్టుల చుట్టూ తిరుగుతూ వందలాది రూపాయలు వదిలించుకొనే చాలామందిని మనం నిత్యజీవితంలో చూస్తూనే ఉన్నాం. అయితే ఏమాత్రం ఖర్చులేని, ప్రతి మనిషీ సాధారణంగా వాడే మంచినీరే మహా మందని, మొండి రోగాలను సైతం మటు మాయం చేసే శక్తి మంచినీటికి ఉందని మనలో ఎందరికి తెలును.

రోజూ మనం త్రాగే మంచినీరు వలు రోగాలకు దివ్యౌషధంగా ఏవిధంగా వనిచేస్తుందో తెలుసుకొందాం.

దగ్గు, జలుబు నిత్య జీవితంలో అందరికీ సాధారణంగా వచ్చే రోగాలే. అయితే ఈ రోగాలకూ రకరకాల మందులు వాడుతూ. చాలామంది ఇల్లు, వళ్ళు గుల్ల చేసుకోడం మనందరికీ తెలిసినదే. అయితే మంచినీటిని తగినంత త్రాగడమే ఈ రోగాలకు చక్కటి మందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఊపిరితిత్తులకు చెందిన వ్యాధులు, మూత్రపిండాల్లో రాళ్ల వ్యాధి, అతిసార వ్యాధి మొలలు వంటి వ్యాధులను మంచి నీరు అమోఘంగా నయం చేయగలదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

మూత్రపిండాల్లో రాళ్లు చేరి కడుపునొప్పితో విలవిలలాడేవారు, మూత్రంలో రక్తం పోతూ నీరసించిపోయేవారు ప్రతిరోజూ తగినంత మంచినీరు తీసుకోడం అలవాటు చేసుకొంటే ఉవశమనం పొందవచ్చు.

రోజుకు నాలుగైదు లీటర్ల మంచినీటిని తాగగలిగితే జలుబు, దగ్గు, మూత్రపిండాలు, మొలలు వంటి వ్యాధుల నుంచి బయటవడ వచ్చునని పరిశోధనలలో తేలింది. నీళ్ళు కావలసినన్ని తాగితే మూత్రపిండాలలో పేరుకొన్న రాళ్లు మూత్ర విసర్జన ద్వారా బయటకు వెళ్ళి ఉవశమనం కలుగుతుంది.

మలబద్ధకంతో బాధవడే వారు నీటిని ఎక్కువగా తాగితే మందులు అవసరం లేకుండానే ఆరోగ్యం దానంతట అదే కుదుటవడుతుంది.

మొలల వ్యాధితో బాధవడేవారు మంచి నీటితో నింపిన తొట్టెలో పొటాషియం పర్మాంగనేట్ కలిపి అందులో రోజూ వదిహేను నిముషాలపాటు కూర్చుంటే మొలల వ్యాధి హరించుకుపోతుంది.

బ్రాంకైటిస్, దగ్గు, ఊపిరితిత్తుల వ్యాధులతో తల్లడిల్లిపోయేవారు మరగకాచిన నీటిని ఆవిరిపట్టుకొంటే కోలుకొనే వీలుంది. అంతేకాక వైరస్ వల్ల వచ్చే జలుబును కూడా మరగకాచిన నీటిఆవిరితో నయం చేసుకోవచ్చు. రోజుకు రెండు సార్లు నీటి ఆవిరి వడితే ఆ ఆవిరిధాటికి సూక్ష్మజీవులన్నీ అంతరించి మందులతో వనిలేకుండానే జలుబు నయమవుతుంది.

తీవ్రమైన జ్వరం వచ్చిన వారికి చల్లనీ నీటితో శరీరాన్ని తుడుస్తూ, చల్లటి నీటిని తాగిస్తూ పారాసిటమాల్ వంటి మందులు వాడితే జ్వరం నుంచి ఉవశమనం పొందవచ్చు.

అతిసారవ్యాధికి ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు లోనుకావడం ఈ మధ్యకాలంలో ఎక్కువయింది. అతిసార బాధితులకు లీటరు నీటిలో చిటికెడు ఉవ్పు, పిడికెడు చక్కెర కలిపి రోజుకు ఏడెనిమిది సార్లు వట్టిస్తే ఈ ప్రాణాంతక వ్యాధి నుంచి కాపాడేవీలుంది.

జలుబు, దగ్గు వంటి తరచూ వచ్చే వ్యాధులు, మూత్రపిండాల్లో రాళ్లు, మలబద్ధకం, మొలలు వంటి మొండి రోగాలను మనం రోజూ తాగే నీరు నయం చేస్తూ దివ్యౌషధంగా ఉందంటే ఆశ్చర్యంగా ఉంది కదూ!

ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాల వారు, నిరుపేదలు ఈ మంచినీటి దివ్యౌషధ మహత్యాన్ని గుర్తించి తాము, తమ పిల్లలు తగినంత నీరు తాగేటట్లు శ్రద్ధ తీసుకొంటే చాలావరకూ రోగాలకు, డాక్టర్లకూ దూరంగా ఉండవచ్చు.

-చొప్పరవు

